# బెస్టాఫ్ లక్!

**విహారి శాలివాహన**



నల్లని, సన్నని ఆకారం; చిన్న కళ్ళు; ఆ కళ్ళలో ఎర్రని జీర. ఆకలి చూపులు వెరసి భయంకరమైనరూపం. అసహ్యించుకోకండి.

అవును, అతను నిరుద్యోగి. అర్హతలుండీ, అవకాశాలను పొందలేని అనేక కోట్ల నిరుద్యోగులలో అతనూ ఒకడు. అతని పేరు రాధాపతి.

రాధాపతికి నిరుద్యోగిగా మూడేళ్ళ సర్వీసుంది. ఈ మూడేళ్ళ సరీసులోనూ అతనెంతో అనుభవాన్ని సంపాదించాడు. అవమానాల్ని ఎదుర్కొన్నాడు. ఎదురైన ప్రతి అవమానాన్ని ఎక్కడిదక్కడ ఏదిలేసి సంపాదించుకున్న అనుభవాన్ని పెట్టుబడిగా పెట్టుకుని ముందుకు నడిచే మనస్తత్వమే అతనిది. అయినా లాభంలేకపోతోంది.

"ఎందుకొచ్చిన చదువుర్రా నాయనా! డబ్బు దండుగ చదువుల్లేరా ఇవి. అదృష్టమంటూ వుంటే చదువు లేకపోయినా రాణించవచ్చు. అయినా చెప్తే వినే రకానివా నీవు? ఎవరిపిచ్చి వారికానందం. నేను మాత్రం నీకేమీ సహాయం చేయలేను" అని రిక్తహస్తాలు చూపెట్టాడు గోపాలం.

గోపాలం రాధాపతికి స్వయానా అగ్రజుడు. కళాపోషణే పరమావధిగా పెట్టుకున్న నటుడు. అవకాశాలొచ్చినపుడు నాటకాల్లో వేషాలు వేస్తూ పాతికో పరకో గణిస్తున్నవాడు. తీరిక సమయాల్లో 'రాణి' అనే నటి పంచన చేరి. ఆమెకు కావల్సిన తీయని మాటల్ని చెప్తూ అందమైన ఆశాసౌధాలను ఈస్ట్‌మన్ కలర్లో చూపుతూ కళాకారుడిగా 'రాణి'స్తున్నవాడు.

తమ్ముడి చదువుకు సహాయపడనందుకు ఆ కళాకారుడు చింతించలేదు. అందుకు రాధాపతీ అతన్ని నిందించలేదు. అడగటం తన ధర్మం కాబట్టి అడిగేడు. భార్యాబిడ్డల బాగోగుల్నే విస్మరించిన వ్యక్తి తనకేమీ సాయపడడని రాధాపతికీ తెలుసు. అందుకే అన్నగారి సహాయ నిరాకరణకు నీరుకారిపోకుండా ధైర్యంగా పైచదువులకు పట్నం బయలుదేరాడు రాధాపతి. అప్పుడతని కళ్ళలో ఆశాకిరణాలు. అతని భవిష్యత్తు రంగుల హరివిల్లు. అప్పుడతను అనుకోలేదు కలలు పండటానికి చదువొక్కటే చాలదని ఆనాడతను ఊహించలేదు. ఆశలు నెరవేరటానికి అడ్డంకులెన్ని వస్తాయో!!

చదువైపోయిన తర్వాత ఉద్యోగం వెతుక్కోవలసిన అవసరం కనిపించింది. ఆ అవసరం కనిపించిన తర్వాత అతను విశ్రమించలేదు. ఖాళీలున్నాయని తెల్సిన ప్రతి ఆఫీసుకూ అప్లై చేశాడు. రాయమన్న ప్రతి టెస్టూ రాశాడు. రమ్మన్న ప్రతి ఇంటర్వ్యూకి వెళ్ళాడు. అలా సంవత్సరం గడిపేడు పట్టణంలో.

ఉద్యోగాలూ పట్టణంలో వుంటాయి. నిరుద్యోగులూ అక్కడే ఎక్కువగా

---

*ఏ అవకాశం ద్వారా ఉద్యోగమొస్తుందని ఆశించాడో, అదే .... అవరోధంగా పరిణమిస్తే. 'బెస్టాఫ్‌లక్కేనా?'*

---

వుంటారు. ఖర్చులూ ఎక్కువే అక్కడ. ఆ ఖర్చులు భరించలేకనే తిరిగి స్వగ్రామం చేరుకున్నాడు రాధాపతి.

రాధాపతి పట్నంనుంచి తిరిగి రావటానికి మరో కారణమూ లేకపోలేదు. అదే కుసుమ స్టేట్స్‌కి ప్రయాణం.

పట్టణం చేరింది మొదలు అతని చదువు పూర్తయేవరకూ రాధాపతికి ఆలంబనగా నిల్చిన వ్యక్తి కుసుమ.

రాధాపతి కుసుమను కలవటం చాలా విచిత్రంగా జరిగింది. ఆ రోజు అతను రైలుపేటలో నడుస్తున్నాడు ఒక వీధిలో. అది చాలా సన్నవీధి. ఒక ఇంటి ముందు పాతిక, ముప్ఫై సైకిళ్ళు ఒక వరుసలో కాకుండా, చెల్లాచెదరుగా పెట్టివున్నాయి. వీధిలో నడవడానికి కూడా వీలులేకుండా. రాధాపతికి చిరాకేసింది. పట్టణాల్లో విద్యావంతులు, వివేకవంతులూ, క్రమశిక్షణ కలిగినవారు ఎక్కువగా ఉంటారని విని వున్నాడు. కాని అక్కడ సైకిళ్ళు పెట్టిన వరుస చూస్తుంటే తను విన్నది సరికాదని అనిపించింది. అంత అస్తవ్యస్తంగా సైకిళ్ళు నిలబెట్టిన వ్యక్తులు ఆ ఇంట్లో ఏం చేస్తున్నారో చూడాలనిపించింది. అతను లోపలికి నడిచాడు.

అది ఒక పెద్ద హాలు. ఆ హాలునిండా ఆడ, మగ విద్యార్థులు కూర్చుని ఉన్నారు. ఒక మూలగా ఒక బ్లాక్ బోర్డ్. దానిపై సీమసున్నంతో రాస్తూ విద్యార్థులకు బోధిస్తున్న టీచరు-కన్పించారు రాధాపతికి. అతనికి అనుమానం కల్గింది—అది స్కూలేమోనని.

"కొత్తగా ట్యూషన్ కొచ్చావా?" అన్న ప్రశ్నతో ఈ లోకంలోకి వచ్చాడు రాధాపతి. అప్పుడతని కర్థమైంది. ఆ యిల్లు ఓ లెక్చరర్ గారిదనీ, ఆ పిల్లలంతా ట్యూషన్ చెప్పించుకునేందుకు వచ్చిన విద్యార్థులనీ. కానీ, తనను ప్రశ్నించిన ఈ అమ్మాయి ఎవరు?

"నా పేరు కుసుమ. ఆయన మా నాన్నగారే" అంటూ హాల్లో పాఠం చెప్తున్న వ్యక్తిని చూపించింది....

విశ్వనాథంగారు రాధాపతి చెప్పినదంతా విని అతని వేపు ఆశ్చర్యంగా చూస్తూ అన్నాడు. "పల్లెటూరు నుంచి వచ్చాననంటున్నావ్. పెద్ద లెవ్వరూ డబ్బు పంపరంటున్నావ్. పట్నంలో ఎలా చదువుకోవాలని?"

"చదువుకోవాలనే బలమైన కాంక్ష నన్నిలా లాక్కొచ్చిందండి. ఎలా అనే విషయం ఇంతవరకూ నేనూ ఆలోచించలేదు. పెద్దలు మీరే నాకేదైనా దారి చూపండి."

ఏమనుకున్నాడో ఏమో, విశ్వనాథంగారు మరేమీ మాట్లాడలేదు. తోటి లెక్చరర్లతో చెప్పి, వారాలు ఏర్పాటు చేశాడు రాధాపతికి. తను ట్యూషన్ చెప్పేహాల్లోనే ఓమూల పడక గదిగా వాడుకోమన్నాడు.

ఎక్కువకాలం చదువులోనే గడిపే రాధాపతిని వీలైనప్పుడల్లా వచ్చి పలుకరించి కబుర్లు చెప్పి పోతుండేది కుసుమ. ఆ ఇంటిలో ఒకడిగా పెరిగిన రాధాపతితో స్నేహం దినదిన ప్రవర్థమానమైంది కుసుమకు.

కాని రాధాపతికి కుసుమ ఎప్పుడూ అర్థం కాలేదు. స్నేహం స్నేహమే నంటుంది. మరేమీ కాదంటుంది. స్నేహితులుగా తాము విడిపోయి మూడేళ్ళయినా ఇద్దరిలో ఎవరూ ఉత్తరాలు రాసుకోలేదు. అయినా పోస్ట్‌మేన్ కన్పించినప్పుడల్లా "కుసుమ ఉత్తరం రాసిందేమో" అనుకోక మానడు రాధాపతి.

*　　*　　*

రాధాపతి కుసుమను చూడటానికి వెళ్ళకూడదని నిశ్చయించుకున్నాడే కాని, అతనికి హైద్రాబాదు వెళ్ళటం అనివార్యమైంది.

అతను పంపుకున్న ఒక అప్లికేషనుకు సమాధానంగా ఇంటర్వ్యూకి రమ్మంటూ ఓ ఆఫీసు వాళ్ళు పిలిచారు. ఇంటర్వ్యూకి వెళ్ళినా, కుసుమను కలవకుండానే తిరిగొద్దామని బయల్దేరాడతను.

ఇంటర్వ్యూ తేదీకి ముందురోజే హైద్రాబాద్ చేరిన రాధాపతి ఆరోజు సాయంత్రం పబ్లిక్ గార్డెన్‌లో కూర్చుని ఉండగా అనుకోకుండా కుసుమ సాక్షాత్కరించింది. భర్తతోను, చిరంజీవితోనూ కారు దిగిన కుసుమ రోజ్ గార్డెన్‌లోకి వచ్చి ఓ బెంచి మీద కూర్చోబోతూ, ప్రక్క బెంచీపై ఉన్న రాధాపతిని చూసింది.

"ఓయ్! రాధాపతి నువ్వా? చాలా రోజులకు కలిశాం. ఎక్కడుంటున్నావ్? ఏం చేస్తున్నావ్?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది, రాధాపతి జవాబు చెప్పేలోగానే "సారీ, పరిచయం చేయనేలేదు" అని భర్త వైపు తిరిగి, "నా చిన్ననాటి స్నేహితుడు రాధాపతి" అంటూ పరిచయం చేసింది.

"నా పేరు విజయ్" అంటూ రాధాపతి వేపు చేయిచాపాడు కుసుమ భర్త. రాధాపతి కరచాలనం చేశాడు.

"ఇదుగో వీడే మా సుపుత్రుడు, అనిల్. వీడికికూడా షేక్ హేండ్ కావాల్ట" అంటూ తన చేత్తో బాబుచేతిని రాధాపతికి అందించింది నవ్వుతూ.

రాధాపతి బాబుచేతిని అందుకొని ముద్దు పెట్టుకున్నాడు.

గాథావళి :

# సృష్టి అంతమయినప్పుడు

మహా ప్రళయం వచ్చింది. భూమంతా జలమయం అయిపోయింది. పెద్ద పెద్ద భవనాలు, టాకీసులు, ఎల్. ఐ. సి. బిల్డింగులు అన్నీ మునిగిపోయాయి. దేవాలయముల పైనున్న కలశములు కూడా కనిపించడంలేదు. ఈ సర్వనాశనం తరువాత స్వర్గలోకంలోవున్న దేవతలు వరదవల్ల సంభవించిన నష్టాన్ని తిలకించడానికి బయలుదేరారు. ఎందుచేతనంటే సర్వనాశనం చూసేటపుడు అందరికీ "థ్రిల్" కలుగుతుంది!



బంగారు నౌకలో కూర్చొని సోమరసం పెగ్ వేసుకుంటూ సంచరిస్తుండగా వాళ్ళకో దృశ్యం గోచరించింది.

ఆ దృశ్యం– కొద్ది దూరంలోనే ఆకు మీద ఓ ప్రాణి పడుకొని కుర్చీ కాలు నోటిలో పెట్టుకొని దాన్ని చీకుతూ వుంది.

ఎంక్వైరీ చేయగా తెలిసిందేమిటంటే, అతడొక రాజకీయ నాయకుడట. ప్రళయం వచ్చాక బ్రతికి బయటపడ్డాడు. తన కుర్చీ పట్టుకొని అక్షయవట పత్రంపై పడుకున్నాడు.

మూలం : అజాతశత్రు

అనువాదం : కొలిపు కూర్మావతారం

## శుభవార్త

నాడి ప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు



### డా॥ ఎన్. ఎస్. రావు, M.B.H., R.M.P

గారిని సంప్రదించండి

### రావూస్ ప్రొడక్ట్స్ అండ్ క్లినిక్,

చింతలబస్తి, 6-2-961, ఖైరతాబాద్

హైదరాబాద్-500 004. (ప్రిమియర్ కేఫ్ సందులో)

శరీరం బలహీనత, పూబగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి పన్నముగా నుండి ఏ మందువలన లావు కాకపోవుటగాని, అంగములు వుండవలసిన సైజులో వుండకపోవుట, నరముల బలహీనత, మానసిక వ్యాధులు, పిట్స్, భయం, గుండెదడ, రక్త ప్రసరణ ఎక్కువ కావటం లేక తక్కువ కావటం, సర్వ విధములగు దగ్గులు, ఉబ్బసం, పొట్ట కడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం, కడుపు నొప్పి, గ్యాస్టిక్ ట్రబుల్స్, లివర్ జబ్బులు కడుపులో గాలిచేరుట, స్త్రీల ముట్టుకుట్టు నొప్పి, కుసుమవ్యాధి, (ఏ రంగైనా సరే), మూత్ర వ్యాధులు, మూలశంక, సుఖవ్యాధులు, స్త్రీలకుగాని, పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేకపోవుట, వీపు నొప్పి, నడుము నొప్పి, కీళ్ళ వ్యాధులు, వాపు, నీరు చేరుట, చర్మవ్యాధులు, పుండ్లు, ఎక్కడైనా చర్మము పలసరి ఎక్కుట, బోదవాపు, జ్వరం, పక్షవాతం మొదలైన వ్యాధులు దీర్ఘవ్యాధులుగా పరిణమించినప్పుడు మాత్రమే వీరు చికిత్స చేయుదురు, తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించుకాలము : ఉదయం 7 గంటల నుండి సా॥ 5 గంటల వరకు

పరీక్ష ఫీజు రు. 12/- చికిత్సకు అదనం.

**క్యాంపులు ప్రతి నెల :** 5వ తేదీ: కర్నూలు, న్యూ ఉడిపి హోటల్, పెద్ద మార్కెట్‌వద్ద, 6వ తేదీ గుంతకల్, శ్రీలాడ్జి. 7వ తేదీ : కడప ద్వారక లాడ్జి 8వ తేదీ : తిరుపతి, భీమాస్ అనెక్స్ లాడ్జి. 9, 10 తేదీలు మద్రాసు కోమలవిలాస్. నెం 5 ఫ్రాన్సిస్ జోసఫ్ స్ట్రీట్, (జి. టి.). 11వ తేదీ : నెల్లూరు రాఘవ విహార్. 12వ తేదీ గుంటూరు: ఉడిపి శ్రీకృష్ణ భవన్ స్టేషను రోడ్డు. 13, 14 తేదీలు : వైజాగ్, బృందావన్ లాడ్జి. దాబా గార్డెన్స్, 15, 16 తేదీలు : రాజమండ్రి, శాంతినివాస్ లాడ్జి 17వ తేదీ : కాకినాడ: శాంతినివాస్ లాడ్జి. (గవర్నమెంటు హాస్పిటల్ ఎదుట), 18, 19 తేదీలు : విజయవాడ మోహరన్ కేఫ్, గాంధీనగర్. 20వ తేదీ : వరంగల్: నటరాజ్ హోటల్. 21వ తేదీ నుండి హెడ్డాఫీసు.

SWASTIK



## బంపర్ ఆఫర్

జూన్ 1978 బహుమతులు గెలిచినవారు : దేబాషిస్ దత్తా, సంబల్‌పూర్ & ముకాన్‌చంద్రా, పాట్నా ఎంట్రీ ఫజు లేదు

**బహుమతులు :** వాచ్, కెమెరా, టేప్‌రికార్డర్, రికార్డ్ ప్లేయర్, ప్రెషర్ కుక్కర్ (మా అభీష్టంపై ఏదో ఒక బహుమతి.) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి : సోని సూపర్ డీలక్స్ 3 బాండ్ ట్రాన్సిస్టర్ అమ్మకం ధర 135/-. ఇది అమ్మకం అభివృద్ధి పథకం.

| | | |
|---|---|---|
| 7 | 12 | 5 |
| 6 | 8 | 10 |
| 11 | 4 | 9 |

నిబంధనలు 1. తెల్లకాగితంపై నమూనాలో ఇవ్వబడిన రీతిగా గళ్ళగీసి 5 నుండి 13 వరకు గల అంకెలను ఒకసారి మాత్రమే వాడి ఎటు కూడినా మొత్తం 27 రావలయును. 2. బహుమతి గెలిచినవారు పోస్టేజి ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియవర్చబడును. వివాదములు ఆలీఘర్ జ్యూరిస్‌డిక్షన్‌లో మాత్రమే ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపండి.

సహాయమునకు 24

ఆఖరి పోస్టింగ్ తేదీ : 24 8 78

MAYUR TRADERS (AJWV-27) ALIGARH-30


"ఊఁ ఇప్పుడు చెప్పు. ఈ వూళ్ళోనే ఉద్యోగం చేస్తున్నావా?" కుసుమ కుతూహలంగా అడిగింది.

"ఇంకా లేదు. ఉద్యోగం వస్తే ఈ వూళ్ళోనే ఉండొచ్చు."

"అంటే .... ఇంటర్వ్యూకి వచ్చారా?" విజయ్ అడిగాడు. అవునన్నాడు రాధాపతి.

"ఎందులో?"

రాధాపతి చెప్పాడు.

"అయితే మావారి ఆఫీసే నన్నమాట!" అంది కుసుమ.

రాధాపతి ఆశ్చర్యంగా చూశాడు.

"అవును. నేనా ఆఫీసులోనె పర్సనల్ ఆఫీసర్ని" అన్నాడు విజయ్.

రాధాపతిలో సంభ్రమాశ్చర్యాలూ, భయభక్తులు చోటు చేసుకున్నాయి. ఆఫీసరు ముందు ఉద్యోగి చూపే విధేయత అతని కదలికలో కన్పడింది. అతనిలో ఎన్నో భావాలు అలలుగా కదిలి అంతలోనే మాయమౌతున్నాయి. తనను ఇంటర్వ్యూ చేయబోయే ఆఫీసరు తన బాల్య స్నేహితురాలి భర్త. ఆ కారణంగానైనా తను ఈసారి ఇంటర్వ్యూలో సెలెక్ట్ అవుతే బాగుండు. రాధాపతిలో ఆశ చిగురించింది.

"ఇక ఇంటికి పోదామండీ! రా, రాధాపతీ! మా యింటికి వెళ్దాం రా" కుసుమ ఆహ్వానించింది.

రాధాపతి ఇబ్బందిగా మొహం పెట్టేడు. కాబోయే ఆఫీసరు ఇంటికి తను అతిథిగా వెళ్ళి మర్యాదలు పొందడం అతనికి ఇబ్బందిగా తోచింది.

"రండి! ఆలోచిస్తున్నారేమిటి?" విజయ్ లేస్తూ అన్నాడు.

విజయ్ కారు డ్రైవ్ చేస్తుంటే వెనుక సీట్లో కూర్చున్న కుసుమ విజయ్ ప్రక్కన కూర్చున్న రాధాపతితో కబుర్లు చెప్పింది.

ఇంటికి చేరిన తర్వాత భర్తతోపాటు రాధాపతికి అన్నం వడ్డించింది కుసుమ. మొహమాటంగానె భోజనం అయిందనిపించి వెళ్తానంటూ బయల్దేరాడు రాధాపతి.

"ఉండు రాధాపతీ! రేపు ఇద్దరూ కలిసే ఆఫీసుకు వెళ్దురుగాని" అంది కుసుమ.

తాను ఒక మిత్రుని ఇంటికి వెళ్ళి అక్కడ బాగ్ పెట్టి వచ్చానని, ఆ మిత్రుడ్నింకా కలవడం పడలేదని, అతడ్ని కలిసి మర్నాడు ఇంటర్వ్యూ అయింతర్వాత మళ్ళీ కన్పిస్తాననీ చెప్పి వప్పించి వారి దగ్గర సెలవు తీసుకున్నాడు రాధాపతి.

* * *

ఇంటర్వ్యూ రిజల్టు అప్పుడే చెప్తారని తెలిసింది రాధాపతికి. అందరితోపాటు అతనూ హాల్లో కూర్చున్నాడు. అతని

కెందుకో గడగా ఉంది. తన భవితవ్యం నిర్ణయింపబడబోతోంది తనకలలకోరూపం రాబోతోంది. తన ఆశల హర్మ్యాలు ఆకృతి దాల్చబోతున్నాయి. తన జీవితమే ఒక మలుపు తిరగబోతోంది. ఇలాంటి అపాధారణ సమయాల్లో హృదయం ఇలాగే వేగిరపడుతుందేమో!

సెలెక్ట్ అయిన వారి పేర్ల లిస్టును నోటీసు బోర్డులో అంటించారు. అందరూ అటువైపు పరుగెత్తారు. రాధాపతీ కదిలాడు.

లిస్టులో మూడే పేర్లున్నై. అందులో రాధాపతి పేరు లేదు. రాధాపతి కృంగిపోయాడు.

"కాదేదీ కవిత కనర్హం" అన్నట్లు ఇంటర్వ్యూలో ఏదైనా అడగొచ్చు. ఇంటి విషయాల దగ్గర్నుంచి ఇంటర్నేషనల్ సమస్యల వరకూ ఏదైనా అడగొచ్చు. అడిగిన వాటికి సంతృప్తికరంగా జవాబు చెప్తేనే సెలెక్షన్ వచ్చేది. ఆ విషయం రాధాపతికి తెలుసు. ఆ దృష్ట్యా తను సెలెక్ట్ కావలసిందే. కాని, ఎందుకిలా జరిగింది?

అతనిమస్తిష్కం మొద్దుబారిపోయింది. అందరూ వెళ్ళిపోతున్నారు. రాధాపతి కూడా నీరసంగా కదిలాడు.

"రాధాపతిగారు మీరేనా?" అంటూ ఓ బంట్రోతు అతన్ని సమీపించి ఓ కవరు అతని చేతిలో ఉంచాడు. ఆత్రుతగా కవరు విప్పి చదువుకున్నాడు రాధాపతి.

"రాధాపతిగారూ!

మీరు ఇంటర్వ్యూ చాలా బాగా చేశారు. అడిగిన వాటికి తడుముకోకుండా సరియైన సమాధానాలు సంతృప్తికరంగా చెప్పారు. నిన్న మనం కలవకుండా ఉంటేవుంటే సెలెక్షన్ మీకూ వచ్చేది. మీరు మా కుటుంబానికి మిత్రులని, అందుకే మీకు సెలెక్షన్ ఇచ్చానని రేపు ఎవరైనా అనుకోవచ్చు. అదీగాక..కుసుమ చెప్పింది మీకు సెలెక్షన్ ఇవ్వమని. కాని. ఒక స్త్రీమూలంగా సెలెక్షన్ వచ్చిందనే అపప్రథ మీకు రావడం నాకిష్టంలేదు. మెరిట్ ఉన్న మీకు ఇదికాకపోయినా ఏదో సెలెక్షన్ తప్పకుండా వస్తుంది. బెస్టాఫ్ లక్ - విజయ్"

రాధాపతికి ఏదో అర్థమైనట్లైంది. వేగంగా రైల్వేస్టేషన్ వైపు నడిచాడు ★



NO AGE LIMIT!
VERY LOW FEE!

GOLDEN OPPORTUNITY!

NO COLLEGE ATTENDANCE!
FINE RESULT!

**CLASSES COMMENCE ON : 15-8-1978**

1. **M. B. A., M. B. M., A .M.I. B.M., B.L. & Phd.**
   (Any Degree Holders are eligible)
2. **MYSORE B. A., B. Com. & M. A.,**
   (No previous School study or College study required)
3. **Com. UNIVERSITY - INTER. D.Com, B. Com, B. Com (Hons) & M. Com.**
   (S.S.L.C, Kerala Compartmental S. S.L.C, MATRIC, S. S. C., H. S. C., P.U. C. Passed or failed are allowed.
4. **AGRA B.A. & B. Com.**
   (Two sittings)
5. **ACCOUNTANTS & AUDITORS B.Ed. & M.Ed.**
   (Any Degree Holders are eligible)
6. **INTER ARTS, COMMERCE & P.U.C.**
   (S.S.L.C., S.S.C., H.S.A. Passed are eligible)
7. **DELHI, MADRAS & MADURAI MATRIC**
   (No Previous School study required)
8. **HOMOEOPATHY.**
9. **ACCOUNTANCY. 10. PREMATRIC**
11. **SERVICECOMMISSION**

EFFICIENT CORRESPONDANCE COURSES! GUARANTEE CERTIFICATE WILL BE ISSUED!!

**POPULAR & EFFICIENT INSTITUTE IN THE WORLD!**

**Recognised & Affiliated by I. A. E., I. B. A. M. & Com UNIVERSITY**

**For ful particulars please apply with Rs 2/- by M.O.**

**SRI MURUGAN TUTORIAL INSTITUTE**

[Estd : 21-3-1952 Govt Regd No. : 3072]

**H.o : RISHIVANDIYAM, PIN : 606205, TAMILNADU.**

**BRANCHES :** *CEYLON, MALAYSIA, S. APRICA, MAVRITIUS, INDONESIA, MADRAS, SALEM, BOMBAY, DELHI, CALCUTTA & ANDAMAN.*